రాజన్న క్షేత్రంలో కేంద్ర ఆర్కిటెక్ సభ్యులు

- ప్రసాద్ స్కీంలో ఆలయాన్ని చేర్చేందుకు ప్రతిపాదనలు!
- ఆలయ పరిసరాల పరిశీలన

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న కేంద్ర ఆర్కిటెక్చర్ సభ్యులు

వేములవాడ/ వేములవాడటౌన్, సెప్టెంబర్ 27: కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కసరత్తు జరుగుతున్నది. ప్రతిపాదనలు కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు రాజన్న ఆలయాన్ని కేంద్ర ఆర్కిటెక్చర్ సభ్యులు కిషోర్ కుమార్, మౌనిక శుక్రవారం సందర్శించారు. ఆలయ అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌తోపాటు ఆలయ అభివృద్ధి కోసం జాతర గ్రౌండ్, గుడి చెరువు పార్కింగ్ స్థలం, వసతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం 100 వసతి గదులతో ధర్మశాల, అన్న ప్రసాద భవనం, భక్తుల క్యూ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి కోసం స్థలాలను పరిశీలించారు. కాగా, రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీమ్‌లోకి చేర్చి అభివృద్ధి చేసేందుకు ప్రస్తుతానికి ఆలయ పరిసరాలు, వచ్చే భక్తులు, స్వామివారికి ఉన్నటువంటి సేవలు, పరిస్థితులను ఆర్కిటెక్చర్ బృందం పరిశీలించినట్లు రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ దుర్గాప్రసాద్, స్తపతి వల్లిన నాగం, రాజన్న ఆలయ ఈఈ రాజేశ్, డీఈలు మహిపాల్ రెడ్డి, రఘునందన్, ఏఈ రామ్‌కిషన్ రావు ఉన్నారు.

కాల్ చేసి.. బెదిరించి

- సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ
- అప్రమత్తం కావడంతో కాల్ కట్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 27: సైబర్ నేరస్థులు రెచ్చిపోతూనే ఉన్నారు. రోజుకో తీరున మోసం చేసేందుకు ఎత్తుగడ వేస్తూనే ఉన్నారు. ఇన్నాళ్లు బ్యాంకు అధికారులమంటూ మోసం చేయగా.. ఇప్పుడు కేసుల పేరిట భయపెడుతున్నారు. తాజాగా 'మీ కొడుకు డ్రగ్స్ కేసులో దొరికాడు' అంటూ ఓ అపరిచితుడు బెదిరించే ప్రయత్నం చేయగా, ఫోన్ ఎత్తిన వ్యక్తి అప్రమత్తం కావడంతో తోకముడిచాడు. వివరాల ప్రకారం.. గొల్లపల్లికి చెందిన మారెపు భూశంకర్ శుక్రవారం తన తల్లిని సిరిసిల్ల ఏరియా దవాఖానకు బైక్ తీసుకెళ్తున్న క్రమంలో ఓ అపరిచిత వ్యక్తి నుంచి సీబీఐ క్రైమ్ అనే పేరుపై వాట్సాప్ కాల్ వచ్చింది. 'మీ కొడుకు డ్రగ్స్ కేసులో దొరికాడు. ఏదైనా ఉంటే మాట్లాడుకుంటావా.. లేదా' అంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో శంకర్ మొదట కంగారు పడ్డాడు. తన ఏడేండ్ల కొడుకు ఇంటి వద్దే ఉండడంతో తేరుకున్నాడు. ఇది ఫేక్ కాల్ అని తెలుసుకొని, తన కొడుకు పేరేం టో చెప్పాలని తిరిగి ప్రశ్నించాడు. దీం తో అవతలి వ్యక్తి బూతులు తిడుతూ బెదిరించే ప్రయత్నం చేశాడు. తిరిగి బాధితుడు సైతం అదే తీరున బెదిరించగా కాల్ కట్ చేశాడు. తర్వాత శంకర్ ఠాణాకు చేరుకుని ఫిర్యాదు చేసేందుకు నంబర్ చూసుకోగా, కాల్ హిస్టరీలో నంబర్ కనిపించకపోవడంతో కంగుతిన్నాడు. ఈ సందర్భంగా ఎస్ఐ రమాకాంత్ మాట్లాడుతూ, ఈ మధ్య ఇ లాంటి కాల్స్ వస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాజన్నను దర్శించుకున్న భువనేశ్వరి పీఠ స్వామి

స్వామికి ప్రసాదాన్ని ఇస్తున్న ఆలయ ఈవో

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 27 : వేములవాడ రాజన్నను శుక్రవారం భువనేశ్వరి పీఠ స్వామి శ్రీకమలానంద భారతి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆలయ మండపంలో వారికి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు అశోక్, ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య, నరేందర్, శివ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

LOST

★Potti Vinod, S/o. Yellaiah, H.No. 9-9, R/o Avunoor, Musthabad mandal, Rajanna Sircilla Dist. my passport No. P5890543 Lost by travelling any one found call me: 9391315002.
NTK-000

LOST

★Busa Ravi Narayana, S/o. Busa Narayana Rajaiah, H.No. 1-9-438/1, Ramnagar, Mandal & Town, Metpally, Dist. Jagityala my passport No. K6888521 passport cover Fell somewhere on the way, we request that those found can kindly Information, Cell: 90820 76823.
NTK-333487

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఊరూరా ఘనంగా ఆచార్య జయంతి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయులు

కలెక్టరేట్ : నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల : నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బోయినపల్లి/ కోనరావుపేట/చందుర్తి /వేములవాడ/సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/తెలంగాణ చౌక్/కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీలో నిర్వహించగా, కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ హాజరయ్యారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ చౌక్‌లో జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చంద్రయ్య కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళీ కృష్ణ, ఆర్ఐలు సిబ్బంది ఉన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయం ఆవరణలో, జడ్పీటీసీ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దేవాంతం, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షులు దేవదాసు, శ్రీరాం సు దర్శన్, కోషాధికారి వనం బాల్‌రాజు ఉన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు గూడూరి భరత్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయం తి వేడుకలు నిర్వహించారు. పద్మశాలీ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు తడక బాలకిషన్ తాటిపాము లక్ష్మీనారాయణ గౌడ్, సత్యనారాయణ, భూమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్ రావు, మాజీ జిల్లా కోఆప్షన్ సర్వర్ పాషా, పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి, తాళ్ల రాజు, కంచం నర్సింహులు, శ్రీనివాస్, లక్ష్మణ్, అన్వర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి, పద్మశాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలీ సంఘం నేతలు, పలువురు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపెల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, ఏఎంసీ వైస్‌చైర్మన్ నర్సింగరావు, జలగం ప్రవీణ్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, శ్రీహరి, రమేశ్, శ్రీనివాస్, భూపతి, శ్రీనివాస్, రాము, శ్రీనివాస్, శేఖర్, పర్శరామ్, రాజు, రమేశ్ ఉన్నారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో కొండాల క్ష్మణ్ జయంతి వేడుకలు నిర్వహించగా, చైర్పర్సన్ మాధవి, కమిషనర్ సం పత్ రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేశ్ కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చందుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనం గా నిర్వహించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో నటరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,నాయకులు పులి సత్యం, మర్త సత్తయ్య,దమ్మ ఆనంద్,బత్తుల కమలాకర్, సిరికొండ మల్లయ్య ఉన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయం తి నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళుర్పించారు. ఇక్కడ ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు. బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, ఏఎంసీ కార్యాలయంలో, స్థానిక బస్‌స్టాండ్ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో మచ్చ గీత, ఎంపీడీవో జయశీల, చైర్మన్ బోయిని ఎల్లేశ్, వైస్ చైర్మన్ వినోద్‌రెడ్డి, పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనం గా జరిగాయి. ఊరూరా నాయకులు, ప్రజాప్రతినిధులు కొండా లక్ష్మణ్ బాపూ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, ప్రముఖులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

బాపూజీ ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి : విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆలోచనలకు అనుగుణంగా నడుస్తూ భవిష్యత్ తరాలకు ప్రశ్నించే గొంతుకలు కావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. చదువుకునే వయస్సులోనే తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తి అంటూ కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి సిరిసిల్ల పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. బాపూజీ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఏఎంసీ చైర్మన్ వెలుముల స్వరూప, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, గూడూరి ప్రవీణ్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు బొల్లి రామ్మోహన్, జిందం చక్రపాణి, మంచె శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పొదుపు లెక్కలేవి?

- ₹5వేలు కమీషన్ ఎందుకు తీసుకుంటున్నరు
- ఏపీఎం, సీఏను నిలదీసిన రంగంపేట, ఎర్రగడ్డ తండా మహిళా సంఘ సభ్యులు

మాట్లాడుతున్న ఏపీఎం నర్సయ్య

వీర్నపల్లి, సెప్టెంబర్27: వీర్నపల్లి మండలం రంగంపేట, ఎర్రగడ్డ తండా పరిధిలో 25 మహిళా పొదుపు సంఘాలుంటే, అందులో 250 మంది సభ్యులున్నారు. శివనీల గ్రామైక్య సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా సమకూరిన బోనస్, ప్రతినెలా పొదుపు చేసిన సొమ్ము వివరాలు వెల్లడించాలని సంఘం సభ్యులు కొంత కాలంగా సీఏలపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఏపీఎం నర్సయ్య శుక్రవారం రంగంపేటలో సమావేశం ఏర్పాటు చేశారు. పదేండ్ల నుంచి సంఘం నుంచి చేసిన పొదుపులు, ఖర్చులకు సంబంధించిన పదేండ్ల లెక్కలపై ఏపీఎం, సీఏను నిలదీశారు. స్వశక్తి సంఘాలకు రుణాలిప్పించినందుకుగాను ఒక్కో గ్రూపునకు ₹5వేలు కమీషన్ ఎందుకు తీసుకుంటున్నారని మండిపడ్డారు. తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పడినప్పటికీ తమకు ప్రత్యేక సీఏను ఎందుకు ఏర్పాటు చేయలేదని, అమాయక గిరిజన మహిళలను మోసం చేసేలా కమీషన్ తీసుకుంటున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లెక్కల గురించి నిలదీస్తే తమ ఇండ్లకు వచ్చి దురుసుగా ప్రవర్తిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఏపీఎం నర్సయ్య మాట్లాడుతూ, గతంలో సంఘాలకు రుణాలిచ్చే సమయంలో కిందిస్థాయి సిబ్బంది కమీషన్ తీసుకున్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతం జీతాలు సక్రమంగానే వస్తున్నాయని, ఫొటోలు, జిరాక్స్ ఖర్చులు మాత్రమే తీసుకోవాలని సీఏలకు సూచించారు. ఎక్కువ డబ్బులు తీసుకున్నట్టు తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని సీఏలను హెచ్చరించారు. ఏపీఎం స్థాయి అధికారే ఫొటోలు, జిరాక్స్ ఖర్చులకు డబ్బులు తీసుకోవాలని తెలుపడంతో అక్కడున్న సభ్యులు నివ్వెరపోయారు. కాగా, సంఘ సభ్యులు, సీఏకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో సమావేశం వాయిదా పడింది. ఇదే విషయంపై డీఆర్డీవో శేషాద్రిని ఫోన్‌లో సంప్రదించగా, శనివారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కమీషన్ తీసుకున్నట్టు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 27 : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, అంతగిరి, సిరికొండ గ్రామాల్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రజా సమస్యలపై పర్యటించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతగిరి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, కలెక్టర్ సంబంధిత అధికారులను పనులపై ఆదేశించారు. అనంతగిరి గ్రామంలోని ముత్యాల పోశమ్మ దేవాలయానికి డబుల్ రోడ్డు, ప్రాజెక్టు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. సిరికొండ గ్రామంలో రంగనాయక సాగర్ బ్యాక్ వాటర్ ద్వారా ముంపునకు గురవుతున్న దళిత కాలనినీ పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని కలస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. తహసీల్దార్ ఫారుక్, ఎంపీడీవో శశికళ పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుల అరెస్టు

గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 27 : గుడుంబా తయారీ, రవాణా విక్రయదారులపై చర్యలు తీసుకుంటాయని ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం గంభీరావుపేట శివారు లో గుడుంబా తయారీకి అవసరమైన ముడి సరుకును పట్టుకొని వివరాలు వెల్లడించారు. గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా తయారీకి అవసరమైన ముడిసరుకు వెళ్తోందన్న సమాచారం మేరకు.. గంభీరావుపేట శివారులో తనిఖీ చేయగా, బెల్లం, పటిక, ఐదులీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చెందిన అజ్మీరా నాజంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రాజు, కిశోర్, కృష్ణకాంత్, భవానీ ఉన్నారు.

కేటీఆర్‌ను విమర్శించే స్థాయి ఆది శ్రీనివాస్‌కు లేదు

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 27 : దేశంలోనే గుర్తింపు ఉన్న నాయకుడిగా పేరు ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను విమర్శించేస్థాయి ఆది శ్రీనివాస్‌కు లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి ముఖచిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని మలిచిన ఘనత కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో నియోజవర్గంలో తిరిగి తిరిగి ఇచ్చిన హామీలనే ఇస్తూ చేప్పిన మాటలనే చెబుతూ అరిగిపోయిన టేప్‌రికార్డులాగా ప్రజలను మభ్యపెట్టి ఇప్పుడు గెలిచినాన్నారు. ఇప్పుడైనా రాజన్న సాక్షిగా నిబద్ధతో పని చేసి అభివృద్ధి చేయలాన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే ఇప్పుడు తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అబద్ధపు హామీలు, మోసాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి, ఆకునూరి శంకరయ్య, న్యాలకొండ రాఘవరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, కంచర్ల రవి ఉన్నారు.

సహకార సంఘాలకు ప్రభుత్వ సహకారం

ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 27: సహకార సంఘాలకు ప్రభుత్వ సహకారం ఉంటుందని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్ ముఖ్య ఆది శ్రీనివాస్ అతిథిగా హాజరై మాట్లాడుతూ అనంతగిరి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, కలెక్టర్ సంబంధిత అధికారులను పనులపై ఆదేశించారు. అనంతగిరి గ్రామంలోని ముత్యాల పోశమ్మ దేవాలయానికి డబుల్ రోడ్డు, ప్రాజెక్టు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. సిరికొండ గ్రామంలో రంగనాయక సాగర్ బ్యాక్ వాటర్ ద్వారా ముంపునకు గురవుతున్న దళిత కాలనినీ పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని కలస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. తహసీల్దార్ ఫారుక్, ఎంపీడీవో శశికళ పాల్గొన్నారు.

గోరంటాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ

గంభీరావుపేట, సెప్టెంబర్ 27: నేషనల్ గ్రీన్ కోర్సు పర్యావరణంలో భాగంగా జిల్లా కేంద్రంలోని శుక్రవారం ఏర్పాటు చేసిన వేస్టు టు వెల్త్ జిల్లా స్థాయి ప్రదర్శనలో గోరంటాల 9వ తరగతి విద్యార్థినులు ప్రతిభను చూపి ఉత్తమ బహుమతి పొందారు. టీజీ, ఎన్‌జీసీ జిల్లా స్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని సిరిసిల్ల వెంకంపేట పాఠశాలలో నిర్వహించారు. వేస్టు టు వెల్త్ రూపొందించి ప్రదర్శించి సత్తా చాటారు. దీంతో పాఠశాల విద్యార్థినులు జిల్లా ఉత్తమ బహుమతి సాధించారని హెచ్ఎం మనోహర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఇండియన్ గవర్నమెంట్ ద్వారా సమకూర్చిన రూ. 3 వేల నగదు బహుమతిని విద్యార్థినులకు జిల్లా అధికారి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ బహుమతి సాధించిన వారికి ఉపాధ్యాయ బృందం బాల్‌రెడ్డి, సంధ్య, మాధవి దేవి, రజిత, భాగ్యలక్ష్మి, అరుణ, ఇందిర, విద్యా కమిటీ చైర్ పర్సన్ రజితలు అభినందించారు.

మస్కట్‌లో గుండె పోటుతో మృతి

స్వగ్రామానికి చేరిన మృతదేహం

బోయినపల్లి, సెప్టెంబర్ 27: బోయినపల్లికి చెందిన దాసరి బాబు (45) మృతదేహం మస్కట్ నుంచి శుక్రవారం స్వగ్రామానికి చేరింది. బోయినపల్లికి చెందిన దాసరి బాబు ఉపాధి కోసం దాదాపు 12 ఏళ్లుగా మస్కట్ వెళ్తున్నాడు. మొదట మస్కట్ బల్దియాలో పని చేయగా 8 ఏళ్ల అనంతరం బల్దియాలో పని పూర్తి కాగా, అక్కడే హరి బాబు వద్ద ప్రైవేట్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. మధ్యలో స్వగ్రామానికి వచ్చిన సమయంలో ఎన్ఆర్ఐ పాలసీ అమలు కోసం ఎన్ఆర్ఐలు చేసిన పాదయాత్రలో వెయ్యి కిలో మీటర్లు నడిచినట్లు తోటి ఎన్ఆర్ఐలు తెలిపారు. వారం రోజుల క్రితం గుండె పోటు వచ్చి గదిలో చనిపోగా, స్నేహితులు కుటుంబీకులకు సమచారం అందించారు. అప్పటి నుంచి భార్య భాగ్యమ్మ (42), కూతుర్లు అర్చన, ఆకాంక్ష బంధువులు రోదిస్తునే ఉన్నారు. మస్కట్ నుంచి ఇంటికి చేరిన మృతదేహం శవ పేటికపై బందువుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ ఎంపీటీసీ రమేశ్ ఉన్నారు.

రక్షణ చట్టలపై అవగాహన

ముస్తాబాద్, సెప్టెంబర్ 27: మండలంలోని బంధనకల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలికలకు ప్రభుత్వం కల్పించిన చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఫోక్స్ యాక్ట్, హెల్ప్ లైన్ నంబర్‌తో పాటు పలు విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- అడిషనల్ డీజీపీ సంజయ్‌కుమార్ జైన్
- 17వ పోలీసు బెటాలియన్ సందర్శన
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కాంప్లెక్స్ ఆర్చ్‌గేట్‌ను ప్రారంభిస్తున్న ఏడీజీపీ

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 27 : క్రమశిక్షణతో పని చేసే ఆర్గనైజేషన్ తెలంగాణ స్టేట్ పోలీసు అని అడిషనల్ డీజీపీ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని సర్దాపూర్‌లో 17వ పోలీసు బెటాలియన్‌ను ఆయన సందర్శించారు. మొదట సిరిసిల్లలోని పంచాయతీరాజ్ వసతిగృహంలో ఏడీజీపీ సంజయ్‌కుమార్‌కు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఏఎస్పీ చంద్రయ్య, కమాండెంట్ శ్రీనివాస్ రావు, అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్‌కు తరలివెళ్లి బెటాలియన్‌లోని నూతనంగా నిర్మించిన ఫ్యాబ్రికేటెడ్ బ్యారెక్స్, గార్డు రూమ్, బెటాలియన్ వెల్ఫేర్ కాంప్లెక్స్ ఆర్చ్‌ని పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్, కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దోబీ బార్బర్ రూంల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధులు అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. బెటాలియన్ అభివృద్ధిలో ఆఫీసర్లు, సిబ్బంది పాత్రను అభినందించారు. అనంతరం బెటాలియాన్ అధికారులు సిబ్బందితో స